# డా॥ వై.యస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, వెంకట్రామన్నగూడెం -534101, పశ్చిమగోదావరి జిల్లా

## ప్రవేశ ప్రకటన

ప్రవేశ ప్రకటన నెం.1/ఎకడమిక్/ఏ2/2014 తేది:19-06-2014

డా॥ వై.యస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయములో ఉద్యాన పాలిటెక్నిక్‌లో రెండు సంవత్సరముల డిప్లొమా కోర్సునకు 2014-15 విద్యా సంవత్సరంలో అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించబడును. అప్లికేషన్ (6పేజీలు) మరియు మార్గదర్శక సూత్రాలు (13పేజీలు) ఉద్యాన విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ **"www.drysrhu.edu.in"** నుండి పొందగలరు. అన్ని వివరములతో పూర్తి చేసిన ధరఖాస్తులు చేరవలసిన తేది: **ది.11-07-2014**

**అర్హత:**

1. పదవతరగతి (ఎస్.ఎస్.సి) గాని తత్సమాన పరీక్షయందు కాని 5.0 గ్రేడుపాయింటు ఏవరేజ్ ఆపైన, ఎస్.సి, ఎస్.టి మరియు ఫిజికల్లి హాండీకాప్డ్ వారికి 4.0 గ్రేడు పాయింటు ఏవరేజ్ ఆపైన అభ్యర్థులు ధరఖాస్తు చేయుటకు అర్హులు. ఇంటర్మీడియట్, దానికంటే పై చదువులు చదివినవారు అర్హులు కారు. పదవతరగతి కంపార్టుమెంటులో ఉత్తీర్ణులైన అభ్యర్థులు మరియు ఇంటర్మీడియెట్‌లో తప్పిన అభ్యర్థులు కూడా ఈ కోర్సుకు ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులు (బదిలీపత్రం తప్పకుండా జతపరచవలెను). 2013-14 మరియు ముందు సంవత్సరములలో పాసైన అభ్యర్థులు కూడా ధరఖాస్తు చేసుకొనవచ్చును. వారికి వచ్చిన మార్కులను ప్రస్తుతం ఉన్న గ్రేడు పాయింటు ఏవరేజ్‌లోనికి మార్చి ధరఖాస్తులో పొందుపరచవలయును.
2. గ్రామీణ ప్రాంతము (మున్సిపాలిటీ పరిధిలో లేని ప్రాంతము) లోని పాఠశాలలందు నాల్గవ తరగతి నుండి పదవ తరగతి వరకు కనీసం నాలుగు సంవత్సరములు చదివిన వారు మాత్రమే అర్హులు.
3. వయసు ఆగష్టు 31, 2014 నాటికి 15-22 సం॥ మధ్య ఉండవలయును.

ధరఖాస్తు మరియు మార్గదర్శక సూత్రాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ **"www.drysrhu.edu.in"** ద్వారా పొంది, ధరఖాస్తుతో ఏదైనా జాతీయబ్యాంకు నుండి "**కంట్రోలర్, డా॥ వై.యస్.ఆర్. హార్టికల్చర్ యూనివర్శిటీ, తాడేపల్లిగూడెం**" వారి పేర తీసుకున్న **రూ.400/-** (నాలుగువందల రూపాయులు మాత్రమే) క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టు (ఎస్.సి, ఎస్.టి మరియు అంగవైకల్యము కలిగిన అభ్యర్థులకు **రూ.200/-** (రెండువందల రూపాయులు మాత్రమే) జతచేసి **"Registrar, Dr.YSR Horticultural University, Admn. Office, Venkataramannagudem-534101 W.G.Dt. A.P"** వారికి ది.11-07-2014 సాయింత్రం 4.00 గంటల లోపు చేరాలి. పోస్టల్ ఆర్డర్లు గాని, మనియార్డర్లు గాని స్వీకరింపబడవు. గడువు తరువాత చేరు దరఖాస్తులుగాని, తపాల జాప్యము వలన ఆలస్యముగా చేరు దరఖాస్తులు గాని అంగీకరింపబడవు.

**డా॥ బి.శ్రీనివాసులు**, రిజిస్ట్రార్.

# డా॥ వై.యస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయము

## ఉద్యాన పాలిటెక్నిక్ డిప్లొమా ప్రవేశ దరఖాస్తు

ధరఖాస్తు చేరవలసిన చివరి తేది: **11-07-2014**

ధరఖాస్తులో అడిగిన అన్ని విషయాలు పూర్తిచేసి, పూర్తి చేసిన దరఖాస్తును ఈ క్రింది చిరునామాకు పంపాలి.

రిజిస్ట్రారు
డా॥వై.యస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయము
పి.బి.నెం.7, వెంకటరామన్నగూడెం-534101, పశ్చిమగోదావరి జిల్లా

పాసుపోర్టు సైజు ఫోటో అంటించాలి

1. పూర్తిపేరు (10వ తరగతి మార్కుల పత్రంలో పేర్కొన్న విధంగా) :

2. అ. తండ్రి పేరు :

   ఆ. తల్లి పేరు

   ఇ. భర్త పేరు (వివాహిత అయినచో)

3.ఎ) చిరునామా పిన్‌కోడ్‌తో సహా (తప్పనిసరిగా తెలియపరచవలెను) :

బి) ఫోన్/సెల్ నెంబర్లు ఉత్తర ప్రత్యుత్తరమునకు (తప్పనిసరిగా తెలియపరచవలెను) :

4. వయస్సు, పుట్టిన తేది (ధృవపరచిన అర్హత పొందిన పరీక్ష కాపీ జతచేయాలి)

5. సంరక్షకుని పేరు (తల్లిదండ్రులు/భర్త లేనిచో) మరియు ధరఖాస్తుదారునితో సంబంధం :

6. తండ్రి/భర్త/సంరక్షకుని యొక్క వృత్తి, ఒక వేళ ఉద్యోగం అయినచో దాని వివరాలు :

7. తండ్రి/భర్త/సంరక్షకుని సంవత్సర ఆదాయం :

8. పుట్టిన ప్రదేశం

   పట్టణం / గ్రామం :

   మండలం :

   జిల్లా :

   రాష్ట్రం :

9. అ) ఉత్తీర్ణులైన అర్హత పరీక్ష గ్రేడులు క్రింది పూరించవలయును :
(పదవతరగతి/మెట్రిక్/తత్సమానం) 2011 మరియు ముందు
సంవత్సరములో పాసైన అభ్యర్థుల మార్కులను ప్రస్తుతం ఉన్న
గ్రేడులోకి మార్చి పూరించవలయును

| సబ్జెక్టు | తెలుగు | ఇంగ్లీషు | గణితం | సైన్సు | సోషల్ | హిందీ | గ్రేడు పాయింటు ఏవరేజ్ (GPA) |
|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు పాయింటు | | | | | | | |

ఆ) దరఖాస్తుదారు ఇంటర్మీడియట్ ఫైయిల్/చదువు మధ్యలో ఆపేశారా? :
(ఆయా కళాశాలనుంచి బదలీ పత్రంను జతపర్చాలి)

10. షెడ్యూలు కులములకు గాని షెడ్యూలు జాతులకు గాని,
వెనుకబడిన తరగతులకు గాని చెందిన వారా?
**(సంబంధిత అధికారినుండి ధృవపత్రం జతచేయాలి)** :

11. ఏ ప్రాతిపదిక (కోటా)పై దరఖాస్తు చేయడమైనది
(సంబంధిత అధికారి నుండి ధృవపరచబడిన ధృవపత్రం జతచేయాలి) :

ఎ) డిఫెన్స్ కోటా

బి) పి.హెచ్.సి :

సి) ఎన్.సి.సి సర్టిఫికెట్ :

డి) స్పోర్ట్స్ కోటా :

12. వరుస సంఖ్య 09లో తెలిపిన అర్హత పరీక్ష ఉత్తీర్ణతకు ముందు, వరుసగా గత 7 సంవత్సరములలో ఏఏ తరగతులు ఎక్కడెక్కడ చదివారో తెలియపరచాలి. (మార్గదర్శిక పుస్తకం 11 (5)లో ఇచ్చిన విధంగా పాఠశాల(లు) ప్రధానోపాధ్యాయుల ధృవపత్రాలను జతపర్చాలి)

| వరుస సంఖ్య | విద్యా సంవత్సరం | తరగతి | గ్రామం | మండలం | జిల్లా |
|---|---|---|---|---|---|
| 1. | | 4వ తరగతి | | | |
| 2. | | 5వ తరగతి | | | |
| 3. | | 6వ తరగతి | | | |
| 4. | | 7వ తరగతి | | | |
| 5. | | 8వ తరగతి | | | |
| 6. | | 9వ తరగతి | | | |
| 7. | | 10వ తరగతి | | | |

**సూచన:** మధ్యలో ఏదైనా ఆటంకములు ఏర్పడి, ఎప్పుడైన ఉత్తీర్ణత గాక చదువు ఆగిపోయిన ఎడల (అర్హత పరీక్ష కాకుండా) ఆ విద్యా సంవత్సరమును లెక్కలోనికి తీసుకోబడదు.

## దరఖాస్తుదారుని ప్రకటన

నేను విశ్వవిద్యాలయపు నియమనిబంధనలకు లోబడి ఉంటాను. నేను ఈ ధరఖాస్తులో తెలియపరచిన విషయములు నాకు తెలిసినంత వరకు యదార్థమని తెలియజేయుచున్నాను. నేను తెలియజేసిన విషయములలో ఏదైన తప్పు అని తెలిసిన ఎడల విశ్వవిద్యాలయం అధికారులు తీసికొనబోయే ఏ చర్యలకైనా బాధ్యుడనై / బాధ్యురాలునై యుంటాను.

దరఖాస్తుదారుని సంతకం

---

## దరఖాస్తుదారుని తల్లిదండ్రుల లేక సంరక్షుకుని ప్రకటన

దరఖాస్తుదారుడు డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయపు సాంకేతిక సంస్థలలో **ఉద్యాన పాలిటెక్నిక్ కోర్సులో** అభ్యసించుటకై ప్రవేశానికి అనుమతించుచున్నాను. అభ్యసించుటకై సంబంధించిన అన్ని ఖర్చులను భరించవాడను. శిక్షణ కాలంలో దరఖాస్తుదారుడు/ దరఖాస్తుదారుణి విద్యాలయంలో మంచి నడవడిక, ప్రవర్తనలకు బాధ్యుడనై / బాధ్యురాలునై యుంటాను.

తండ్రి లేక తల్లి లేక సంరక్షకుని సంతకం

## ఫారం -1

### గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వారు పూరించవలసిన ధృవీకరణ పత్రం

శ్రీ/శ్రీమతి/కుమారి..............................................................................................................

తండ్రి/భర్త/సంరక్షుడు ..............................................................................................................

ఈ పాఠశాలల్లో క్రింది తెలుపబోయే తరగతులు క్రింది వివరించిన విద్యా సంవత్సరములో చదివారు. ఈ పాఠశాల గ్రామీణ ప్రాంతానికి **(Non-Municipal area)** చెందినదని ధృవీకరిస్తున్నాను.

| తరగతి | విద్యా సంవత్సరం | పాఠశాల పేరు / గ్రామము / మండలము మరియు జిల్లా | పాఠశాల ప్రధానోపాధ్యాయుని సంతకము, పాఠశాల ముద్ర |
|---|---|---|---|

*సూచన :* 1. ఈ ఫారంను కనుక సక్రమంగా పూర్తిచేయక ప్రధానోపాధ్యాయునితో ధృవీకరించకపోయినట్లయితే దరఖాస్తు అంగీకరించబడదు. దీనితోపాటు స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరిగా జతచేయాలి.

2. అభ్యర్థి వేరు వేరు పాఠశాలల్లో వేరు వేరు ప్రదేశాలలో చదివినచో 4 సంవత్సరములకు సరిపోవునట్లు ఆయా ప్రధానోపాధ్యాయులతో ధృవీకరించవలెను. దీనికోసం, ఆ నాలుగు సంవత్సరములకు ఒకే ఫారం-1 ఉపయోగించవచ్చును **లేదా** ఫారం-1 ను జిరాక్సు చేసుకొని వేరు వేరు ప్రదేశాలలో చదివినట్లైతే, ఆయా ప్రధానోపాధ్యాయులచే సంతకం చేయించి రబ్బరు స్టాంపు వేయించి అప్లికేషనుకు జతచేసి పంపాలి.

## ఫారం - 2

## ర్యాగింగ్‌పై తల్లిదండ్రుల ధృవీకరణ పత్రము

మా అబ్బాయి / అమ్మాయి ర్యాగింగ్‌కు పాల్పడినట్లయితే లేదా దానికి ఉసిగొల్పినట్లయిన, మా అబ్బాయి / అమ్మాయితో పాటు మమ్మల్ని కూడా శిక్షకు గురిచేయగలరని తెలుసుకోవడమైనది.

**స్థలము** **తల్లి సంతకము** **తండ్రి సంతకము**

**తేదీ** **తల్లి పేరు** **తండ్రి పేరు**

## సూచిక (దరఖాస్తుదారులు నింపాలి)

1. దరఖాస్తుదారుని పేరు :

2. తండ్రిపేరు/ తల్లిపేరు / సంరక్షకుని పేరు :

3. స్త్రీ / పురుషుడు :

4. (ఎ) ఉత్తర ప్రత్యుత్తరముల కొరకు ప్రస్తుత నివాస చిరునామా (అడ్రసు) పిన్‌కోడ్‌తో సహా :

   బి) ఫోన్ / సెల్ నెంబర్లు ఉత్తర ప్రత్యుత్తరమునకు (తప్పనిసరిగా తెలియపరచవలెను) :

5. పుట్టిన తేది మరియు వయస్సు 31, ఆగష్టు 2014 నాటికి 15-22 సం॥ల మధ్య ఉండాలి (31.08.1992 తరువాత మరియు 31.08.1999 లోపు జన్మించిన వారై ఉండాలి) :

6. ఈ క్రింది తెలిపిన వాటిలో మీరు దేనికైన చెందితే దాని వివరాలు ఇవ్వాలి :
   అ) ఎస్.సి. / ఎస్.టి / బి.సి. (ఏ/బి/సి/డి/ఇ) /ఒ.సి.
   ఆ) డిఫెన్స్ కోటా/పి.హెచ్.సి/ఎన్.సి.సి/స్పోర్ట్స్ కోటా

7. విద్యార్హతలు, గ్రేడుపాయింట్ ఏవరేజ్ :

8. ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్టు రూ. 400/- (ఎస్.సి., ఎస్.టి మరియు అంగవైకల్యం కలిగిన అభ్యర్థులకు రూ. 200/-) **"Comptroller, Dr.YSRHU, Venkataramannagudem-534101,W.G.Dt." payable at Tadepalligudem**లో చెల్లుబాటు అయ్యేవిధంగా ఏదైనా జాతీయ బ్యాంకులో తీసుకొని దానిని పూర్తి చేసిన అప్లికేషన్‌తో జత చేసి తప్పనిసరిగా **"Registrar, Dr.YSRHU, Venkataramannagudem-534101 W.G.Dt."** అడ్రస్‌నకు నిర్దిష్ట సమయములో పంపాలి. ఈవిధంగా చేయనిచో ఆ అప్లికేషన్ పరిగణలోకి తీసుకొనబడదు.

| డిడి.నెం. | బ్యాంకుపేరు | తేదీ | డిడి మొత్తం |
|---|---|---|---|
| | | | |

దరఖాస్తుదారుని సంతకం

### కార్యాలయ ఉపయోగార్థం (దరఖాస్తుదారులు నింపకూడదు)

| విశ్వవిద్యాలయ పరిధి | కేటగిరి | ప్రత్యేక రిజర్వేషన్ | సబ్జెక్టు | గ్రేడు పాయింటులు |
|---|---|---|---|---|
| | | | తెలుగు | |
| | | | ఇంగ్లీషు | |
| | | | గణితం | |
| | | | సైన్సు | |
| | | | సోషల్ | |
| | | | హింది | |
| | | | గ్రేడ్ పాయింట్ ఏవరేజ్ | |
| | | | గ్రేడ్ పాయింట్ ఏవరేజ్ హింది కాకుండా | |

పరిశీలించిన వారి సంతకం　　　　తదుపరి పరిశీలించిన వారి సంతకం

# డా॥ వై.యస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయము

## వెంకటరామన్నగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా

## మార్గదర్శక సూత్రాలు

## 2014-15

# ఉద్యాన పాలిటెక్నిక్‌లో రెండు సంవత్సరాల డిప్లొమా కొరకు ప్రవేశము

# ఉపోద్ఘాతం

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యాన పంటల ప్రాముఖ్యత మరియు అభివృద్ధి అవకాశములను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, 26.6.2007న ఆంధ్రప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయమును వెంకటరామన్నగూడెం, పశ్చిమ గోదావరి జిల్లాలో ఏర్పాటు చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయము పరిధిలో నాలుగు ఉద్యాన కళాశాలలు, ఐదు పాలిటెక్నిక్ కళాశాలలు, 27 పరిశోధనా స్థానాలు ఉన్నాయి. ఈ ఉద్యాన విశ్వవిద్యాలయం పేరును డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ ముగా 1-8-2011 నుండి మార్చబడినది. ఈ ఉద్యాన విశ్వవిద్యాలయము ఉద్యాన శాస్త్రంలో డిగ్రి, మాస్టర్స్ డిగ్రి, డాక్టరేట్ డిగ్రీలు ఇచ్చుచున్నది. గ్రామ సీమలలో నివసించే యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పించుకోవాలనే ఉద్దేశంతోను, వారు కాలేజీలలో చేరి డిగ్రీలు చదువలేరనే ఉద్దేశ్యంతో వారికి ఉద్యాన శాస్త్రంలో శిక్షణనివ్వడానికి గాను ఉద్యాన పాలిటెక్నిక్‌లను ఏర్పాటు చేయడమైనది. అదీకాక ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో ఉద్యాన, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో పనిచేయడానికి ప్రథమ శ్రేణి ఉద్యోగస్తుల అవసరం ఎంతైన ఉన్నది. ఈ అవసరాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని 2003-2004 విద్యా సంవత్సరంలో రామచంద్రాపురం, తూర్పుగోదావరి జిల్లా మరియు దస్నాపూర్, అదిలాబాద్ జిల్లా నందు ఉద్యాన పాలిటెక్నిక్ కోర్సు ప్రారంభించబడినది. 2008-09 విద్యా సంవత్సరములో రామగిరి ఖిల్లా, కరీంనగర్ జిల్లా, కలికిరి, చిత్తూరు జిల్లా మరియు మడకశిర, అనంతపురం జిల్లా, 2012-2013 విద్యా సంవత్సరములో నూజివీడు, కృష్ణా జిల్లాలోను ఉద్యాన పాలిటెక్నిక్ కోర్సులు ప్రారంభించబడినవి.

**1.సీట్ల సంఖ్య వివరములు :**

ప్రతి సంవత్సరము రామచంద్రాపురం (తూర్పు గోదావరి), నూజివీడు (కృష్ణాజిల్లా), దస్నాపూర్ (అదిలాబాద్), రామగిరి ఖిల్లా (కరీంనగర్), కలికిరి (చిత్తూరు), మడకశిర (అనంతపురం)లలో గల పాలిటెక్నిక్‌లలో 155 మందిని చేర్చుకుంటారు.

**2. అర్హత**

అ) **ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికే ప్రవేశార్హత ఉన్నది. అభ్యర్థులు వారి ఏడు సంవత్సరముల చదువు కాలంలో కనీసం నాలుగు సంవత్సరము లైన గ్రామీణ ప్రాంతాలలోని (నాన్ మునిసిపల్ పరిధి) పాఠశాలలో చదివిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలి.** దీనికి గాను దరఖాస్తు ఫారమునకు జతపరచబడిన ఫారం-1 ప్రకారం వారు చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారితో పూరించి ధృవపరచాలి. ఫారం-1 పూర్తి చేయని దరఖాస్తులను లెక్కలోనికి తీసుకోబడవు.

ఆ) పదవతరగతి, దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు. పదవ తరగతి కంపార్ట్‌మెంట్‌లో ఉత్తీర్ణులైన మరియు ఇంటర్మీడియట్ తప్పిన (ఫెయిలైన) అభ్యర్థులు కూడా ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఇంటర్మీడియేట్, దానికంటే పై చదువులు చదివిన వారు అర్హులుకారు.

ఇ) పదవతరగతి అభ్యర్థి లేదా తత్సమాన పరీక్షయందు కనీసం 5.0 గ్రేడు పాయింట్ ఏవరేజ్ (హిందీ కాకుండా) అర్హత గ్రేడ్ పాయింట్, ఎస్.సి. ఎస్.టి. PH అభ్యర్థులకు 4.0 గ్రేడు పాయింట్ (హిందీ కాకుండా) పొంది ఉండవలెను.

**3. ఎంపిక విధానము**

1. గ్రేడు పాయింట్ ఏవరేజ్ ప్రకారం విద్యార్థి యొక్క ఎంపిక నిర్ణయించబడును.
2. ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు సమానమైన గ్రేడ్ కనుక వస్తే, సైన్సులో ఎక్కువ పాయింట్స్ వచ్చిన వారిని ఎంపిక చేయబడును.
3. ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు గ్రేడ్ మరియు సైన్సులో సమానమైన పాయింట్స్ కనుక వస్తే, మాథమ్యాటిక్స్‌లో ఎక్కువ పాయింట్స్ వచ్చిన వారిని ఎంపిక చేయబడును.

4. ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు గ్రేడ్ మరియు సైన్సులో మరియు మాథమ్యాటిక్స్‌లో సమానమైన పాయింట్స్ కనుక వస్తే, ఇంగ్లీషులో ఎక్కువ పాయింట్స్ వచ్చిన వారిని ఎంపిక చేయబడును.

5. ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు గ్రేడ్ మరియు సైన్సులో, మాథమ్యాటిక్స్‌లో మరియు ఇంగ్లీషులో సమానమైన పాయింట్స్ కనుక వస్తే, తెలుగులో ఎక్కువ పాయింట్స్ వచ్చిన వారిని ఎంపిక చేయబడును.

6. ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు గ్రేడ్ మరియు సైన్సులో మాథమ్యాటిక్స్‌లో, ఇంగ్లీషులో మరియు తెలుగులో సమానమైన పాయింట్స్ కనుక వస్తే, సోషల్‌లో ఎక్కువ పాయింట్స్ వచ్చిన వారిని ఎంపిక చేయబడును.

7. ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు గ్రేడ్ మరియు సైన్సులో మాథమ్యాటిక్స్‌లో, ఇంగ్లీషులో, తెలుగులో మరియు సోషల్‌లో సమానమైన పాయింట్స్ కనుక వస్తే, హిందీలో ఎక్కువ పాయింట్స్ వచ్చిన వారిని ఎంపిక చేయబడును.

8. ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు గ్రేడ్ మరియు సైన్సులో మాథమ్యాటిక్స్‌లో, ఇంగ్లీషులో, తెలుగులో, సోషల్‌లో మరియు హిందీలో సమానమైన పాయింట్స్ కనుక వస్తే, వారిలో వయస్సును (పుట్టిన తేదీ) బట్టి పెద్దవారిని ఎంపిక చేయబడును.

9. 2011 సం॥ అంతకంటే ముందు ఉత్తీర్ణులైన అభ్యర్థుల విషయంలో వారి మార్కులను ప్రస్తుతం అమలులో ఉన్న గ్రేడు పాయింటు ఏవరేజికి మార్చబడి ఎంపిక జరుపబడును.

**4. వయస్సు**

పాలిటెక్నిక్ కోర్సులో చేరబోవు అభ్యర్థి ఆగష్టు 31వ తేదీకి 15-22 సంవత్సరముల వయస్కులై ఉండాలి.
(31.08.1992 తరువాత మరియు 31.08.1999 లోపు జన్మించినవారై ఉండాలి)

**5. రిజర్వేషన్ పద్ధతి (కులముల కొరకు అనుబంధము చూడుడు)**

(ఎ) వెనుకబడిన తరగతుల వారికి 29 శాతం సీట్లను ఈ క్రింది విధంగా రిజర్వేషను చేయడమైనది.
వర్గము - ఎ- 7శాతము బి- 10శాతము సి- 1 శాతము డి- 7 శాతము ఇ- 4 శాతము

(బి) షెడ్యూలు కులముల అభ్యర్థులకు 15 శాతం సీట్లు రిజర్వు చేయబడినవి.

(సి) షెడ్యూలు తెగల వారికి 6 శాతం రిజర్వు చేయబడినవి.

(డి) స్త్రీలకు 33 1/3 శాతం రిజర్వు చేయబడినవి.

(ఇ) స్వాభావికమైన అంగవైకల్యము (Physically Challenged) కల వారికి OC, BC, SC, STలకు విడివిడిగాకేటాయించబడిన సీట్లు 3%.

(ఎఫ్) ఎక్స్ సర్వీస్‌మెన్, డిఫెన్స్ వ్యక్తులతోపాటు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సు కేంద్ర రిజర్వు పోలీస్ దళం మొదలగు వారి పిల్లలకు, వారి తల్లిదండ్రులు ఆంధ్ర ప్రదేశ్‌లో 5సంవత్సరములు నివాసమున్న వారికి కేటాయించబడిన సీట్లు 2%.

(జి) నేషనల్ కేడెట్ కార్ప్స్ (ఎన్.సి.సి.) 1%.

(హెచ్) క్రీడలు 1/2%

**6. ప్రాంతీయ ప్రాతిపదికన ప్రాంతాల వారీగా రిజర్వు చేయబడిన సీట్లు - వివరములు:**

ప్రాంత ప్రాతిపదికన 85శాతం సీట్లు ఆ ప్రాంతం వారికి కేటాయించబడును. మొత్తము సీట్లను ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటి ప్రాంతము, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటి ప్రాంతము, శ్రీ వెంకటేశ్వర, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటి ప్రాంతాల మధ్య 42:36:22 నిష్పత్తుల ప్రకారం పంచబడును.

మిగతా 15 శాతం సీట్లు ప్రాంతముతో సంబంధము లేకుండా కేవలం అర్హత ప్రాతిపదికన కేటాయించబడును.

స్వాభావికమైన అంగవైకల్యముకల (Physically Challenged) వారికి OC, BC, SC, ST కేటగిరిలకు విడివిడిగా 3% సీట్లు కేటాయించబడినవి. ఇవి ఈ క్రింది విధంగా రొటేషన్ పద్ధతిన కేటాయించబడును.

1) 1% చూపు మందగించిన వారికి (Visually Challenged)

2) 1% వినికిడి మందగించిన వారికి (Hearing impaired)

3) 1% కుంటి మొదలగు అంగవైకల్యము కలవారికి (Orthopaedically Challenged)

**నోట్** 1. పై రిజర్వేషన్లు ఈ క్రింది విధంగా రొటేషన్ పద్ధతిలో అమలు చేయబడును.

ఎ) చూపు మందగించిన అభ్యర్థులు లేనిచో, ఆ ఖాళీని వినికిడి మందగించిన అభ్యర్థి చేత భర్తీ చేయబడును.

బి) వినికిడి మందగించిన అభ్యర్థులు లేనిచో, ఆ ఖాళీని కుంటి మొదలగు అంగవైకల్యము కల వారి (Orthopaedically Challenged)తో భర్తీ చేయబడును.

నోట్ 2. ఒకవేళ స్వాభావికమైన అంగవైకల్యము కల వారు (Physically Challenged) ఏ కేటగిరీలో నైనా లేనిచో, ఆఖాళీని ఆయా కేటగిరీకి బదలాయించబడును.

నోట్ 3. ఈ క్రింద ఇచ్చిన లోపములున్న అభ్యర్థులు ఈ రిజర్వేషన్లకు అర్హులు కారు.

1) మానసిక వికలాంగులు (Mentally retarded)

2) గ్రుడ్డివారు (Blindness)

3) మూగ, చెముడువారు (Deaf and dumb)

4) గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండము, కాలేయ వ్యాధులతో దీర్ఘకాలముగా బాధపడువారు.

5) కండర వ్యాధిగ్రస్తులు (Muscular Dystrophy)

నోట్ 4. స్వాభావికమైన అంగవైకల్యముగల అభ్యర్థులు సర్టిఫికెట్‌ను 15.6.1992వ తేదీ నాటి G.O.Ms.No. 109, ఉమెన్స్ డెవలప్‌మెంట్, చైల్డ్ వెల్‌ఫేర్, లేబరు(WM Desk)డిపార్టుమెంటు ప్రకారం ప్రకటితమైన రాష్ట్ర లేక జిల్లా మెడికల్ బోర్డుల నుండి మాత్రమే తీసుకున్నది అంగీకరించబడును.

నోట 5. ఏదైన కోర్సును అభ్యర్థులు చదవగలరా లేదా అని పరీక్ష చేయుటకు విశ్వవిద్యాలయమునకు సంబంధించిన ఆఫీసర్లు, ఇతర మెడికల్ ఆఫీసర్లతో ఒక కమిటీని వేయుటకు విశ్వవిద్యాలయము అర్హత కలిగియున్నది.

నోట్ 6. ఏదైన ఒకే లోపమునకు సంబంధించిన వారు ఎక్కువ మంది ఉన్నట్లయితే వారి ఎంపిక అర్హత పరీక్షకు సంబంధించిన మార్కులు ప్రకారం ఎంపిక చేయబడుదురు.

**ఎక్స్ సర్వీస్‌మెన్, డిఫెన్స్ వ్యక్తులతోపాటు బోర్డరు సెక్యూరిటీ ఫోర్సు, కేంద్రీయ రిజర్వుడు పోలీస్‌దళంలో పనిచేయు ఉద్యోగుల పిల్లల ఎంపిక :**

**ప్రాధాన్యత 1**: విధి నిర్వహణలో మరణించిన ఆర్మ్‌డ్‌ఫోర్సెస్ ఉద్యోగుల,బి.ఎస్.ఎఫ్.ఉద్యోగుల, సి.ఆర్.పి.ఎఫ్. ఉద్యోగుల పిల్లలు.

**ప్రాధాన్యత 2**: విధినిర్వహణలో అంగవైకల్యము పొందిన వారి పిల్లలు, అనారోగ్య కారణాలతో పదవీవిరమణ చేసిన వారి పిల్లలు.

**ప్రాధాన్యత3**: గాలంటరీ అవార్డులను పొందిన ఆర్మ్‌డ్ ఫోర్సెస్ వ్యక్తులు, బి.ఎస్.ఎఫ్.సి., ఆర్.పి.ఎఫ్ జవాన్ల పిల్లలకు ఈ క్రింద సూచించిన క్రమములో ప్రాధాన్యత నివ్వబడును.

ఎ) **ఆర్మ్‌డ్ ఫోర్సెస్ వ్యక్తులు**

1) పరమవీరచక్ర
2) అశోకచక్ర
3) సర్వోత్తమ యుద్ధసేవా పతకము
4) మహావీరచక్ర
5) కీర్తిచక్ర
6) ఉత్తమయుద్ధ సేవా పతకము
7) వీరచక్ర
8) శౌర్యచక్ర
9) యుద్ధ సేవా పతకము
10) సేనా/నౌసేనా/వాయుసేనా పతకము
11) డిస్పాచెస్‌లో పేర్కొనబడినవారు

**బి) బి.ఎస్.ఎఫ్. / సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లు**

1) పోలీస్, అగ్నిమాపకదళ ప్రెసిడెంట్ గాలంటరీ పతకం
2) ప్రెసిడెంట్స్ పోలీస్ గాలంటరీ పతకము
3) గాలంటరీ పోలీస్ పతకము

**ప్రాధాన్యత 4:** ఇతర ఎక్స్-సర్వీస్‌మెన్, సర్వీస్‌మెన్, బి.ఎస్.ఎస్. ఉద్యోగులు, సి.ఆర్.పి.ఎఫ్. ఉద్యోగుల పిల్లలకు

**నోట్ 1** ఈ రిజర్వేషన్ సౌకర్యము పొందగోరు వారి తల్లిదండ్రులు ఈ రాష్ట్రములో కనీసము 5 సంవత్సరాలు నివాసముండాలి. అట్లు మండల రెవిన్యూ అధికారి ద్వారా నివాస ధృవీకరణ పత్రాన్ని పొంది జతపర్చాలి.

**నోట్ 2** ఈ కోటా క్రింద దరఖాస్తు చేయు అభ్యర్థులు ఆ జిల్లా సైనిక సంక్షేమ అధికారి, జిల్లా సైనిక సంక్షేమ బోర్డు నుండి యోగ్యతా పత్రాలను వారి వారి ప్రత్యేక కేటగిరీలలో పొంది అట్టి పత్రాల అటెస్టెడ్ కాపీలను దరఖాస్తుకు జతపరచవలెను. ఈ దరఖాస్తులు ఆంధ్రప్రదేశ్ సైనిక బోర్డు లేక వారిచే నామినేట్ చేయబడిన వారు పరిశీలిస్తారు. వారిచ్చే తీర్పుకు అభ్యర్థులు బద్ధులై యుండాలి.

**నోట్ 3** పైన పేర్కొన్న 1 నుండి 4 ప్రాధాన్యత కేటగిరీలకు సంబంధించని వారికి ఈ రిజర్వేషన్ సౌకర్యము వర్తించదు.

**నోట్ 4** పైన పేర్కొన్న ప్రాధాన్యత క్రమములో ఒక్కొక్క దానికి ఒక్కొక్కరి కంటే ఎక్కువ అభ్యర్థులున్నపుడు అట్టి అభ్యర్థుల ఎంపిక అర్హత పొందిన మార్కులను బట్టి యుండును.

## నేషనల్ కేడెట్ కార్ప్స్ (ఎన్.సి.సి.) కోటా నుండి ఎంపిక

**ప్రాధాన్యత 1:** అభ్యర్థులు యూత్ ఫెస్టివల్ లాంటి అంతర్జాతీయ పోటీలలో పాల్గొని, ఎన్.సి.సి.లో 'సి' సర్టిఫికెట్ కలిగియుండాలి.

**ప్రాధాన్యత 2:** అభ్యర్థులు జాతీయ స్థాయి పోటీలైనటువంటి ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పెరేడ్‌తో పాటు ఎన్.సి.సి.లో సి,బి,ఎ సర్టిఫికెట్లను కలిగియుండాలి.

**ప్రాధాన్యత 3:** అభ్యర్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని యుండి ఎన్.సి.సి.లో సి,బి,ఎ సర్టిఫికెట్లను కలిగి యుండాలి.

**ప్రాధాన్యత 4:** ఎన్.సి.సి.లో సి,బి,ఎ సర్టిఫికెట్లు కలిగియున్నవారు.

**నోట్ :** పైన పేర్కొన్న ప్రాధాన్యత కేటగిరీలలో ఒక్కొక్క దానికి ఒకరికన్న ఎక్కువ మంది అభ్యర్థులున్నప్పుడు, అర్హత పొందిన మార్కులను ఆధారంగా తీసుకొని ఎంపిక నిర్ణయిస్తారు.

## క్రీడలు కోటా నుండి ఎంపిక

**ప్రాధాన్యత 1:** అంతర్జాతీయ స్థాయిలో దేశం తరపున ప్రాతినిధ్యం వహించిన అభ్యర్థులు

**ప్రాధాన్యత 2:** జాతీయ సీనియర్ స్థాయి క్రీడలలో రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించిన అభ్యర్థులు

**ప్రాధాన్యత 3:** జాతీయ జూనియర్ స్థాయి క్రీడలలో రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించిన అభ్యర్థులు

**ప్రాధాన్యత 4:** జాతీయ సబ్-జూనియర్ స్థాయి క్రీడలలో రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించిన అభ్యర్థులు

**ప్రాధాన్యత 5:** జాతీయ పాఠశాల స్థాయి క్రీడలలో రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించిన అభ్యర్థులు

**ప్రాధాన్యత 6:** జాతీయ గ్రామీణస్థాయి క్రీడలలో రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించిన అభ్యర్థులు

ఈ క్రింద పేర్కొన్న క్రీడలలో పాల్గొన్న అభ్యర్థులను మాత్రమే పరిగణలోనికి తీసుకుంటారు.

1. ఫుట్‌బాల్
2. వాలిబాల్
3. బాస్కెట్‌బాల్
4. హాకీ
5. హాండ్‌బాల్
6. టెన్నిస్
7. టేబుల్ టెన్నిస్
8. షటిల్ బాడ్మింటన్
9. కబడ్డీ
10. అథలెటిక్స్
11. ఈత
12. జిమ్నాస్టిక్స్
13. వెయిట్ లిఫ్టింగ్
14. రెజిలింగ్ (కుస్తీపోటీలు)
15. బాక్సింగ్
16. సైకిలింగ్
17. రోయింగ్
18. షూటింగ్
19. ఫెన్సింగ్
20. రోలర్ స్కేటింగ్
21. సైలింగ్
22. యాచింగ్
23. గ్లైడింగ్
24. ఆర్చెరి
25. బాల్‌బాడ్‌మింటన్
26. స్క్వాష్ రాకెట్టి
27. క్రికెట్
28. చదరంగం
29. కోకో

**నోట్ 1 :** పైన తెల్పిన ప్రాధాన్యత క్రమములో ఒక్కొక్క దానికి ఒక్కరి కంటె ఎక్కువ అభ్యర్థులున్నప్పుడు అభ్యర్థుల ఎంపిక అర్హత పొందిన మార్కులను బట్టి జరుగును.

**నోట్ 2 :** అభ్యర్థులు ఒకటి కంటె ఎక్కువ క్రీడల్లో పాల్గొన్నప్పటికి వారికి ఎటువంటి అదనపు మార్కులు/ప్రాధాన్యత ఉండదు. క్రీడలలో పాల్గొన్న అభ్యర్థుల ప్రాధాన్యత వారు పాల్గొన్న క్రీడలపై ఆధారపడి యుండును.

**నోట్ 3 :** అభ్యర్థులు అర్హత పరీక్ష తరువాత క్రీడలలో ప్రాతినిధ్యం వహించినట్లయితే పరిగణలోకి తీసుకొనబడరు.

**నోట్ 4 :** ఈ కేటగిరీ క్రింద ప్రవేశం పొందగోరే అభ్యర్థులు వారి అర్హతకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను జతపర్చాలి.

**7. ఫీజులు**

పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందిన వారు ఈ క్రింది విధంగా ఫీజులు చెల్లించవలయును.

**విశ్వవిద్యాలయ నిధులు**

| | | |
|---|---|---|
| 1. ట్యూషన్ ఫీజు | రూ. 270/- | ప్రతి సెమిష్టరుకు |
| 2. ప్రవేశ రుసుము | రూ. 100/- | |
| 3. పరీక్ష ఫీజు | రూ. 120/- | మొదటి మరియు రెండవ సెమిష్టరుకు |
| | రూ. 130/- | మూడు మరియు నాల్గవ సెమిష్టరుకు |
| 4. బదిలీ సర్టిఫికెట్ | రూ. 90/- | |
| 5. కాండక్ట్ సర్టిఫికెట్ | రూ. 90/- | |
| 6. బోనఫైడ్ సర్టిఫికెట్ | రూ. 90/- | |
| 7. డిప్లొమా పాస్ సర్టిఫికెట్ | రూ. 130/- | |
| 8. వైద్య రుసుము | రూ. 130/- | ప్రతి సెమిష్టరుకు |
| 9. విద్యార్థి ప్రవర్తన మరియు క్రమశిక్షణ నిబంధనల ప్రచురణ | రూ. 80/- | |
| 10. గది అద్దె | రూ. 440/- | మొదటి మరియు రెండవ సెమిష్టరుకు |
| | రూ. 485/- | మూడు మరియు నాల్గవ సెమిష్టరుకు |

**విశ్వవిద్యాలయ ఇతర నిధులు**

| | | | |
|---|---|---|---|
| 1. | ప్రయోగశాల ధరావత్తు | రూ. 130/- | పాలిటెక్నిక్ వదిలిపెట్టే సమయంలో వాపసు ఇవ్వబడును. |
| 2. | గ్రంథాలయ ధరావత్తు | రూ. 100/- | పాలిటెక్నిక్ వదిలిపెట్టే సమయంలో వాపసు ఇవ్వబడును. |
| 3. | ఆటల ఫీజు | రూ. 115/- | ప్రతి సెమిష్టరుకు |
| 4. | విద్యార్థి కార్యక్రమాలు మరియు మేగజైన్స్ | రూ. 400/- | ప్రతి సంవత్సరమునకు (మొదటి సెమిష్టరు మరియు మూడవ సెమిష్టరు) |
| 5. | పరీక్షలకు సంబంధించిన పేపర్లు తదితరములు | రూ. 100/- | ప్రతి సెమిష్టరుకు |
| 6. | పాత విద్యార్థుల నిది | రూ. 440/- | కోర్సు చివరి సెమిష్టరుతో కట్టవలసినది. |
| 7. | విద్యార్థి ఆరోగ్య పరిరక్షణ పథకము | రూ. 425/- | ప్రతి సంవత్సరమునకు (మొదటి సెమిష్టరు మరియు మూడవ సెమిష్టరు) |

**హాస్టలు ఫీజులు**

పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందినవారు హాస్టలు నిమిత్తం ఈ క్రింది విధంగా ఫీజులు చెల్లించవలయును.

| | | | |
|---|---|---|---|
| 9. | హాస్టలు ధరావత్తు | రూ. 2500/- | (చేర్చునప్పుడు మాత్రమే) |
| 10. | భోజనమునకు ధరావత్తు | రూ. 2500/- | (చేర్చునప్పుడు మాత్రమే) |
| 11. | హాస్టలు సిబ్బంది ఖర్చులు వగైరా | రూ. 1420/- | మొదటి మరియు రెండవ సెమిష్టరుకు |
| | | రూ. 1560/- | మూడు మరియు నాల్గవ సెమిష్టరుకు |

**8. కోర్సు కాలపరిమితి**

1) కోర్సు రెండు సంవత్సరములుండును. ప్రతి సంవత్సరంలో రెండుసెమిస్టర్లుఉండును.

2) చదువవలసిన కోర్సులు, సిలబసు, ఇతర సంబంధిత నిబంధనలు అకడమిక్ కౌన్సిలు నిర్ణయించిన విధంగా ఉండును.

**9. పాఠ్యాంశములు తెలుగులో ఉండును**

**10. హాస్టలు వసతి**

ఈ కోర్సులో ప్రవేశము పొందినవారు తప్పనిసరిగా హాస్టలులో ఉండవలెను. బయట ఉండదలచినట్లయితే ప్రిన్సిపాల్ గారి వద్ద ముందుగా అనుమతి పొందాలి.

**11. జతపరచవలసిన ధృవ పత్రములు**

ప్రవేశం కొరకు దరఖాస్తు చేయువారు తమ దరఖాస్తుకు ఈ దిగువ తెలుపబడిన ధృవపత్రములను గాని, వాటి ప్రతులను గాని జతపర్చాలి.

1) ధృవీకరించబడిన పదవతరగతి పాస్‌సర్టిఫికెట్ లేదా దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత ధృవపత్రములు లేదా వాటి ప్రతులు.

2) ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్టు

3) పదవ తరగతి పాస్ సర్టిఫికెట్ కాని దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత ధృవపత్రము.

4) వెనుకబడిన తరగతులు, ఎస్.సి., ఎస్.టీలకు చెందినవార్తైతే, అందుకు సంబంధించిన సామాజిక స్థాయి ధృవీకరణ పత్రం (నిర్ణీత ఫారం 1) ప్రకారం, అవసరమైన సమాచారంలో దాఖలు చేయాలి. ఈ కోటాల క్రింద అడ్మిషన్లు పొందినవారిని, తత్సంబంధిత ప్రభుత్వ డైరెక్టరేట్ వారు ధృవీకరించే వరకు ఆయా అభ్యర్థుల సామాజిక స్థాయిని తాత్కాలికంగా పరిగణిస్తారు.

5) దరఖాస్తు ఫారంలో 12వ అంశంకు అవసరమైన బోనఫైడ్ స్టడీ సర్టిఫికెట్స్ జతపరచాలి.

**గమనిక :** గుర్తింపు పొందిన విద్యా సంస్థలో నిరవధికంగ అధ్యయనం చేసిన విద్యార్థులు **ఆయా** సంబంధిత విద్యా సంస్థల అధిపతులు నుండి జారీ చేయబడిన ధృవీకరణ పత్రాన్నే జతపర్చాలి.

6) గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన వారి ధృవపత్రం (ఫారం-1).

7) పదవ తరగతి చదివిని పాఠశాల నుండి బదిలీ పత్రం

7) దరఖాస్తు ఫారంలో కేటాయించిన ఖాళీస్థలంలో ఒక పాస్‌పోర్టు సైజు ఫోటోను అతికించాలి.

8) స్వాభావికమైన అంగవైకల్యం కలవారైతే ఆ ధృవీకరణ పత్రం.

9) ఎక్స్ సర్వీస్‌మెన్ / సర్వీస్‌మెన్ అయినట్టయితే ఆ ధృవీకరణ పత్రం

10) ఎన్.సి.సి.లో పాల్గొంటే ఆ ధృవీరణ పత్రం

11) క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం

12) ర్యాగింగ్ నిమిత్తం తల్లిదండ్రుల నుండి హామీ పత్రం

**12. అడ్మిషన్ జరిగే సమయంలో ఒరిజినల్ (మూల) ధృవీకరణ పత్రాలను దాఖలు చేయాలి.**

అడ్మిషన్‌కై ఎంపిక చేయబడిన అభ్యర్థులు అడ్మిషన్ సమయంలో ఈ క్రింది ధృవపత్రాలను దాఖలు చేయాలి.

i) చదివిన స్కూలు నుండి ధృవీకరణ పత్రం

ii) చదివిన స్కూలు నుండి బదిలీ పత్రం

iii) హైదరాబాద్‌లో బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారు జారి చేసిన మార్కుల పత్రం

iv) అభ్యర్థులు బి.సి., ఎస్.సి. లేక ఎస్.టి. తరగతులకు చెందిన వార్తైతే ఆయా సామాజిక స్థాయికి సంబంధించిన ధృవీకరణ పత్రం.

v) స్వాభావికమైన అంగవైకల్యం కలవారైతే ఆ ధృవీకరణ పత్రం.

vi) ఎన్.సి.సి.లో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం.

vii) క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం.

viii) ఎక్స్ సర్వీసుమెన్ / సర్వీసుమెన్ అయినట్టయితే ఆ ధృవీకరణ పత్రం

13. ధరఖాస్తు ఫారమును సంపూర్ణముగా పూరించి ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్టు రూ. 400/- (ఎస్.సి., ఎస్.టి మరియు అంగవైకల్యం కలిగిన అభ్యర్థులకు రూ. 200/-) **"Comptroller, Dr.YSRHU, Venkataramannagudem-534101,W.G.Dt." payable at Tadepalligudem**లో చెల్లుబాటు అయ్యేవిధంగా ఏదైనా జాతీయ బ్యాంకులో తీసుకొని దానిని పూర్తి చేసిన అప్లికేషన్‌తోజత చేసి తప్పనిసరిగా **"Registrar, Dr.YSRHU, Venkataramannagudem-534101 W.G.Dt."** అడ్రస్‌నకు నిర్దిష్ట సమయములో పంపాలి. ఈవిధంగా చేయనిచో ఆ అప్లికేషన్ పరిగణలోకి తీసుకొనబడదు.

14. నిర్దిష్ట సమయంలో విశ్వవిద్యాలయానికి చేరని దరఖాస్తు ఫారాలు ఆమోదింపబడవు.

15. అవసరమైన ధృవీకరణ పత్రాలను జతపరచని ఎడల దరఖాస్తు ఫారాలు నిరాకరించబడును.

16. అన్ని అడ్మిషన్లు తాత్కాలికంగా పరిగణించి, తదుపరి పరిశీలన చేస్తారు. ఏ సమయంలోనైనా అభ్యర్థుల తల్లిదండ్రులు / గార్డియన్ ఇచ్చిన సమాచారం సరిఅయినది కాదని గానీ లేక తప్పుడు సమాచారం అయి, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నయెడల చెల్లదని నిర్ణయించినట్లయితే అట్టి విద్యార్థుల అడ్మిషన్లు రద్దు చేయుదురు.

17. ర్యాగింగ్ అను చర్య (తోటి విద్యార్థులను అవమానపరచడం, బాధించడం వగైరా) నేరముగా ప్రభుత్వముచే పరిగణింపబడి నిషేదించబడినది. దీనికి పాల్పడిన వారు శిక్షార్హులగుదురు. శిక్షణ సంస్థ నుండి విద్యార్థిని నిషేదించడము గాని, తాత్కాలికముగ సంస్థనుండి గాని, తరగతుల నుండి గాని, నిషేధించడము గాని లేక పబ్లిక్ అపాలజీతో కూడిన జరిమానా గాని యుండును. శిక్షలో భాగంగా స్కాలర్‌షిప్, ఇతర వసతులు జారీ చేయకుండుట, ఏదైన సంఘటనలో పాల్గొననివ్వకపోవడం, పరీక్షా ఫలితములు ఆపుచేయడం, హాస్టలునుండి గానీ, మెస్‌నుండి గానీ తాత్కాలికంగా గాని శాశ్వతముగా గాని నిషేధము వంటివి కూడ ఉండును.

18. విశ్వవిద్యాలయం విద్యార్థులకు విద్యను నేర్పుటకు, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు చేపట్టుటకు నిర్దేశించబడినది. కాబట్టి ఉద్యాన విశ్వవిద్యాలయం కోర్సు పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ఉపాధి కల్పించే హామీని ఇవ్వడం లేదు.

19. ప్రకటన (నోటీస్) ఇవ్వకుండ నిబంధనలను మార్చడం కానీ, రద్దు చేయటం గాని చేసే అర్హత డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయానికే రిజర్వు చేయబడినది.

వెంకటరామన్నగూడెం,
పశ్చిమగోదావరి జిల్లా.

రిజిస్ట్రారు

## అనుబంధం

### ఎ. షెడ్యూలు కులాల జాబితా (Scheduled Castes)

1. ఆది ఆంధ్ర
2. ఆది ద్రావిడ
*3. అనాముఖ్
*4. ఆర్యమాల
5. అరుంధతీయ
6. అరవమాల
@7. బరికి
*8. బావురి
*9. బేడజంగము, బుడగ జంగమ (హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, అదిలాబాద్, మెదక్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలవారు)
*10. బైండ్ల
*11. బ్యాగర, బ్యాగరి
*12. చచ్చటి
*13. చలవాడి
*14. చమర్, మోచి, మూచ్చి, చమర్-రవిదాస్, చమర్-రోహిదాస్
*15. చంబార్
16. ఛండాల
*17. డక్కల్, డక్కల్ వారు
*18. దండాసి
*19. ధోర్
20. దోమ్, దొంబర, పైడి, పానో
*21. ఎల్లమలవార్, ఎల్లమ్మలవాండ్లు
*22. ఘాసి, హడ్డి, రెల్లి, చచ్చండి
*23. గొడగాలి, గొడగుల (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలవారు)
*24. గోడారి
*25. గోసంగి
*26. హోలియ
*27. హోలియ దాసరి
*28. జగ్గలి
*29. జాంబవులు
*30. కొలుపుల వాండ్లు, పంబాడ, పంబాండ, పంబాల
*31. మాదాసికురువ, మాదారికురువ
32. మాదిగ
*33. మాదిగ దాసు, మస్తీన్
*34. మహెర్
35. మాల, మాల అయవారు
36. మాల దాసరి
37. మాల దాసు
*38. మాలహన్ని
*39. మాలజంగం
*40. మాల మస్తి
41. మాలసాలె, నేతకాని
*42. మాలసన్యాసి
*43. మాంగ్
*44. మాంగ్‌గరోడి
45. మన్నె

*46. మస్తి
*47. మాతంగి
*48. మెహ్‌తార్
*49. మీత అయ్యల్ వార్
*50. ముండాల
*51. పాకీ, మోతి, తోటి

52.(Omitted)
*53. పామిడి
54. పంచమ, పరయ
55. రెల్లి
*56. సమగార
*57. సంబాన్

*58. సప్రు
*59. సిందోళ్లు, చిందోళ్ళు
60. యతల (శ్రీకాకుళం జిల్లావారు)
61. వల్లువన్ (చిత్తూరు, నెల్లూరు జిల్లాలవారు మాత్రమే)

సూచన

1) *గుర్తులున్న కులముల వారు తన నివాస ప్రాంతానికి చెందిన రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్ వద్దనుండి గాని, సబ్-కలక్టర్ వద్ద నుండి గాని ధృవ పత్రమును తీసికొని దరఖాస్తుకు జతచేయాలి.

2) @ బరికి కులంవారు జిల్లా కలక్టర్ గారి వద్దనుండి కుల ధృవీకరణ పత్రాన్ని తీసికొని జతపరచాలి.

3) పైన తెలుపబడిన (1), (2)లో నుదహరించిన కులముల వారు తప్ప మిగతా వారు తమ ప్రాంతాలలోని మండల రెవిన్యూ ఆఫీసరు గారి వద్ద నుండి గాని, డిప్యూటి తహసీల్దారు గారి హోదాకు తక్కువ కాకుండా ఉన్న ఆఫీసరు గారి వద్ద నుండి కుల ధృవీకరణ పత్రాలను పొంది వాటిని దరఖాస్తుకు జతపరచాలి.

## బి. షెడ్యూలు జాతుల జాబితా (Scheduled Tribes)

1. అంధ, సాధు అంధ
2. బగట
3. భిల్
4. చెంచు, (చెంచు వార్ Omitted)
5. గడబాస్, బొడగడబ, గుటబ్ గడబ, కల్లాయి గడబ, పరంగి గడబ, కత్తెర గడబ, కాపు గడబ
6. గోండు, నాయిక్‌పోండ్, రాజ్‌గోండ్, కొయిటూర్
7. గౌడు (ఏజెన్సీ ఏరియా)
8. కొండరెడ్లు
9. జతపులు
10. కమ్మర
11. కట్టునాయకన్
12. కొలం, కొలవార్
13. కొండ దొరలు, కుబి
14. కొండ కాపులు
15. కొండ రెడ్లు
16. కొండస్, కోడి, కోధు, దేశీయకొండులు, దొంగ్రియ కొండులు, కుట్టియ కొండులు, తికిరియ కొండులు, ఏనీటి కొండులు, కువింగ
17. కోటియ, బర్టిక, దులియ, హోల్వ, స్రోన, సిథోపైకో, బెంతో బిరియా
18. కోయ, లింగధారికోయ (మామూలు), ఒడ్డికోయ, పట్టిడికోయ, కోయభినికోయ, రాజకోయ, దోలికోయ, గుట్టాకోయ, కమ్మరకోయ, ముసరకోయ, రజా, రషకోయ, లింగాద్రికోయ (ఆర్డినరీ), కొట్టుకోయ, బైనెకోయ
19. కులియ
20. మాలీలు (అదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్ నగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, వరంగల్ జిల్లాలు మినహా)
21. మన్నదొర
22. నాయకులు (అన్ని ఏజన్సీ ప్రాంతాలకు చెందిన వారు)
23. ముఖదొర, నూకదొర
24. పర్ధాన్
25. పోర్జా, పరంగిపెర్జ
26. రెడ్డి దొరలు
27. రొన, రెన
28. సవరులు, కాపు సవరులు, సవరులు, కుట్టు సవరులు
29. సుగాలీలు, లంబాడీలు, బంజార
30. తోటి (అదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్ నగర్, మెదక్, నల్గొండ, వరంగల్, నిజామాబాద్, జిల్లాలవారు మాత్రమే)
31. వాల్మీకి (ఏజన్సీ ఏరియా శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూ॥గో॥, ప॥గో॥ జిల్లాలవారు)
32. యానాదీలు, చెల్ల యానాదీ, కప్పల యానాదీ, మంచి యానాదీ, రెడ్డి యానాదీ
33. ఎరుకలు, కొరచా, దబ్బా ఎరుకుల, కుంచపురి ఎరుకుల, ఉప్పఎరుకుల
34. నక్కల కుర్వికరన్
35. ధులియా, పైకో, పుటయా (విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలు)

సూచన

1) వరుస సంఖ్య 7,8,10,13,14,15,17,21,22,26,30 మరియు 31లో నుదహరించిన జాతుల వారు ఏ ప్రాంతానికి సంబంధించిన వారు ఆ ప్రాంత డిప్యూటి తహసీలుదారు, మండల రెవిన్యూ ఆఫీసరు గారి హోదాకు తక్కువ కాని రెవిన్యూ ఆఫీసరు గారి వద్ద నుండి గాని, రెవిన్యూ డివిజినల్ ఆఫీసరు / అసిస్టెంట్ కలెక్టరు / సబ్ కలెక్టరు నుండి గాని ధృవపత్రాన్ని పొందవలెను.

2) (1)లో తెలుపబడిన ఉప జాతుల వారు కాక మిగతా ఉపజాతులవారు, తమ తమ ప్రాంత మండల ఆఫీసరు గారి వద్ద నుండి కులధృవీకరణ పత్రమును పొందవచ్చును.

## సి. వెనుకబడిన తరగతులు (Backward Classes)

### వర్గము - ఎ (BC-A)

అంతరించిన జాతులు, రద్దు చేయబడిన జాతులు, విముక్తన జాతులు, సంచార జాతులు, కొత్త కులము, స్థిర నివాసముల నుండి మరల తిరిగి వచ్చే జాతులు

1. అగ్నికుల క్షత్రియ, పల్లీ, వాడబలిజ, బెస్తా, జాలరి, గంగవార్, గంగపుత్ర, గుండ్ల, వన్యకులక్షత్రియ (వన్యకాపు, వన్నెరెడ్డి, పల్లెకాపు, పల్లెరెడ్డి, నెయ్యల, పట్టపు)
2. బలసంతు, బహురూపి
3. బందర
4. బుడబుక్కల
5. రజక (చాకలి, వన్న)
6. దాసరి, (పూర్వకాలము యాచకవృత్తి అలవాటు పడినవారు)
7. దొమ్మర
8. గంగిరెద్దుల వాళ్ళు
9. జంగం(యాచకవృత్తి కలవారు)
10. జోగి
11. కటి పాపల
12. కొర్చ
13. లంబాడ (లేక) బంజార (తెలంగాణా ఏరియావారు)
14. మేదరి లేక మహింద్ర
15. మొండివారు, మొండిబండ, బండ
16. నాయిబ్రాహ్మణ (మంగలి), మంగల మరియు బజంత్రి
17. నక్కల (Deleted)
18. వంశరాజ
19. పాముల
20. పర్ధి (మిరిశికారి)
21. పంబల
22. పెద్దమ్మ వాండ్లు, దేవర వాండ్లు, ఎల్లమ్మ వాండ్లు, ముత్యాలమ్మవాండ్లు (దమ్మలి దమ్మల, దమ్ముల, దమల శ్రీకాకుళం జిల్లావారు)
23. వీరముష్ఠి (నెత్తికోతల), వీరభద్రీయ
24. వాల్మికి బోయ (బోయ, బెదర్, కిరాతక, నిశది, యెల్లపి, పెద్దబోయ), తలయారి, చుండు వాళ్ళు
25. ఎరుకలలు (తెలంగాణా ప్రాంతము వారు)
26. గుడాల
27. కంజర భట్ట
28. కళింగ, కంతాల (Deleted)
29. కెప్మార లేక రెడ్డిక
30. మొండిపట్ట
31. నొక్కర్
32. పరికముగ్గల
33. యట
34. చాపెమరి
35. కైకాడి
36. జోషినందివాలాలు
37. ఒడ్డె, వడ్డీలు, వడ్డి, వడ్డెలు
38. మందుల
39. మెహతర్ (ముస్లిమ్)
40. కునపులి
41. పత్ర
42. కురకుల (శ్రీకాకుళం, విశాఖపట్నం విజయనగరం, ప్రాంతంవారు)
43. పొందర (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతంవారు)
44. పామంతుల, సమంత, సొంటియ (శ్రీకాకుళం జిల్లా వారు)

45. పాల-ఏకిరీ, ఎకిల, వ్యాకుల, ఎకిరీ, నయినివారు, పాలెగరు, తొలగరి, కావలి (చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం, నెల్లూరు, హైదరాబాదు, రంగారెడ్డి)
46. రాజనాల, రాజన్నలు (కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ మరియు అదిలాబాద్)
47. బుక్క అయ్యవార్లు
48. గోత్రాల
49. కసికపాడి/కసికపూడి (హైదరాబద్, రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్, అదిలాబాద్ తెలంగాణా ప్రాంతంవారు)
50. సిద్ధుల (తెలంగాణ ప్రాంతంవారు)
51. సిక్రిగర్/సైకిల్‌గర్
52. పూసాల
53. ఆసదుల/అసదుల (తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలవారు మాత్రమే)
54. కెయిటా/కెవుటు/కెవిట (శ్రీకాకుళం జిల్లావారు మాత్రమే)

## వర్గము - బి (BC-B)

1. అచ్చుకట్లవాండ్లు (విశాఖపట్నం, గుంటూరు జిల్లాల హిందువులు మాత్రమే)
2. ఆర్యక్షత్రియ, చిట్టరి, గినియర్, చిత్రకార నాఖాలు
3. దేవాంగ
4. ఏడిగ, గౌడ (గ్రామల, కల్లాలీ), గౌండ్ల, విశాఖపట్టణం ఉభయగోదావరి కృష్ణ జిల్లాలకు చెందిన సెట్టిబలిజ, శ్రీశయన (సెగిడి)
5. దూదేకుల, లద్దఫ్, పింజరి, నూర్‌బాష్
6. గండ్ల, తెలికుల, దేవతెలికుల
7. జాండ్ర
8. కుమ్మర లేక కులాల, శాలివాహణ
9. కరికాల భక్తుల, కైకొలన్ లేక కైకల (శనుగుండం లేక సంగుతర్)
10. కర్నభక్తుల
11. కురుబ లేక కురుమ
12. నాగవడ్డీలు
13. నీలకంఠి
14. పట్కార్ (ఖత్రి)
15. పెరిక (పెరిక బలిజ, పూరగిరి క్షత్రియ)
16. నెస్సి లేక కురిని
17. పద్మసాలి (సాలి, శాలివాన్, పట్టుసాలి, శానాపతులు, తొగటసాలి)
18. శ్రీశయిన
19. స్వకులసాలి
20. తొగట, తోగటి లేక తోగటి వీరక్షత్రియ
21. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ (ఔసుల లేక కంసాలి, కమ్మరి, కంచర, వడ్ల లేక వడ్ర లేక వడ్రంగి మరియు శిల్పులు)
22. కుంచిటి, వక్కలిగ, వక్కలిగర, కుంచిటిగ (అనంతపూర్ జిల్లా ప్రాంతం మాత్రమే)
23. లోధ్, లోధి, లోధ (హైదరాబాదు, రంగారెడ్డి, ఖమ్మం మరియు అదిలాబాద్‌వారు మాత్రమే)
24. బొందిలి
25. అరెమారాతి, మారాతా (నాన్-బ్రాహ్మణులు), అరకలిలు మరియు సురభి నాటకాల వాళ్ళు
26. నీలి
27. భుడుభుంజల/భుంజ్వ/భడభుంజ (హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలవారు మాత్రమే)
28. గుడియ/గుదియ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలవారు మాత్రమే)

## వర్గము - సి (BC-C)

### హరిజనుల నుండి మార్పిడి చెందినవారు

1. షెడ్యూల్డు కులముల నుండి క్రిష్టియనులుగా, వాటి అనుబంధ శాఖలకు మార్పు చెందినవారు.

## వర్గము - డి (BC-D)

1. అగరు
2. ఆరెకటిక, కటిక, అరెసూర్యవంశి

3. అటగర
4. భట్రాజు
5. చిప్పోళ్ల (మెర)
6. గవర
7. గొడబ
8. హట్కార్
9. జక్కల
10. జింగారు
11. కంద్ర
12. కోష్టి
13. కచ్చి
14. సూర్యబలిజ, (కళావంతులు), గణిక్
15. కృష్ణ బలిజ (దసరి, బుక్క)
16. కొప్పుల వెలమ
17. మతుర
18. మాలి (బరె, బరాయి, మరర్ మరియు తంబోలో)(తెలంగాణా జిల్లాలు)
19. మాదిరాజ్, మాత్రాసి, తెనుగోళ్లు
20. మున్నూరుకాపు (తెలంగాణా)
21. నాగ వంశం (నాగవంశ)
22. నెల్లి (Deleted)
23. పొలినిటి వెలమ (శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు సంబంధించి)
24. (Deleted)
25. పస్సి
25. పూసల
26. రాంగ్రెజ్ లేక భవసార క్షత్రియ
27. సాధుచెట్టి
28. సాతాని (చెట్ట దాసరి వైష్ణవ)
29. తమ్మలి (నల్గొండ, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ తెలంగాణా ప్రాంతంవారు)
30. తూరుపుకాపు లేక గాజులకాపు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం)
31. ఉప్పర లేక సగర
32. వంజర (వంజరి)
33. యాదవ (గొల్ల)
34. ఆరె, ఆరెవల్లు, ఆరోల్లు (తెలంగాణా జిల్లాలలో)
35. సదర, సదరు (అనంతపూర్ జిల్లావారు)
36. అరవ (శ్రీకాకుళం జిల్లావారు మాత్రమే)
37. అయ్యరక (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూ॥గో॥, ప॥గో॥, కృష్ణా, గుంటూరు, ఖమ్మం మరియు వరంగల్ జిల్లా వారు మాత్రమే)
38. నగరాలు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కృష్ణా, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లావారు మాత్రమే)
39. అగముడియన్, అగముదియర్, అగముది వెల్లబార్ మరియు అగముది ముదిలియార్, తులవ వెల్లలాస్ (చిత్తూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపూర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలవారు మాత్రమే)
40. బెరివైశ్య, బెరి చెట్టి (చిత్తూరు, నెల్లూరు, కృష్ణా జిల్లాలవారు మాత్రమే)
41. అటిరస (తూ॥గో॥, ప॥గో॥ జిల్లాలవారు మాత్రమే)
42. సొండి/సుండి
43. వరల (తెలంగాణా ప్రాంతంవారు)
44. సిస్టకరనం
45. లక్కమారికాపు (తెలంగాణా ప్రాంతంవారు)
46. వీరశైవలింగాయిత్/లింగబలిజ
47. కుర్మి (ఖమ్మం జిల్లా తెలంగాణా, కృష్ణా జిల్లా ప్రాంతంవారు)

## వర్గము - ఇ (BC-E)

1. అచ్చుకుట్టలవాండ్లు, సింగాలి, సింగంవాళ్లు, అచ్చుపనివాళ్లు, అచ్చుకట్టువారు, అచ్చు కట్లవాండ్లు.
2. అత్తర సాయిబులు, అత్తరోళ్లు.
3. దోభీ ముస్లిం/ముస్లిం దోభీ/ దోభీ ముసలమాన్, తురక చీకల లేదా తురక సాకల, తురక చాకలి, తులుక్కవన్నన్, స్కలాస్ లేక చాకలలు, ముస్లిం రజకులు.
4. పఖీర్, ఫకీర్, బుడ్‌బద్‌కి, ఘంటి ఫకీర్, ఘంటా ఫకీర్లు, తురక బుడ్‌బుద్‌కి, దర్‌వేష్, ఫకీర్.
5. గారడీ ముస్లీం, గారడీ సాయిబులు, పాములవాళ్లు, కనికట్టు వాళ్లు, గరడోళ్లు, గారడిగా.
6. గోసంగి ముస్లిం, ఫకీర్ సాయిబులు.
7. గుడ్డి ఎలుగువాళ్లు, ఎలుగుబంటు వాళ్లు, ముసలమాన్ కీలు గుర్రాలవాళ్లు.
8. హజమ్, నాయి, నాయి ముస్లిం, నావిడ్.
9. లబ్బీ, లబ్బాయి, లబ్బోస్, లబ్బా.
10. పకీర్ల, బోర్‌వీల్, డీర ఫకీర్లు, భొంతల.

11. క్యూరెషి, కురేషి/ఖాసబ్, మరాఠీ ఖాసబ్, ముస్లిం కటిక, ఖటిక ముస్లిం.

12. షేక్/షేయిక్.

13. సిద్ధి, యాబీ, హబ్షి, జాసి.

14. తురక కాష, కక్కుకొట్టె జింక్ సాయిబులు, చక్కిటకనె వేల, తెరుగాడు, గొంటియవారు, తిరుగంటి గంట్ల, రోల్లకు కక్కుకొట్టె వారు, పత్తీర్ పాడులు, చక్కేటకారు, తరుక కాష.

15. ఇతర ముస్లిం గ్రూప్స్ వీరుగాక సయద్, సయ్యదీ, సయ్యద్, ముషాయిక్, ముఘల్, మొఘల్, పత్తాన్స్, ఇరానీ, అరబ్, బోహరా, బోహ్రా, షాయి ఇమామి, ఇస్మాయిలీ, ఖోజా, కుబ్బీ మెమన్, జమయత్, నవయత్.

సూచన : ఎ,బి,సి,డి,ఇ వర్గములకు చెందిన అభ్యర్థులు వారి వర్గానికి సంబంధించిన ధృవపత్రాలను డిప్యూటి తహసీల్దారు హోదాకు తక్కువగాని మండల రెవిన్యూ అధికారి వద్ద నుండి పొందవలెను.

## ర్యాగింగ్ నిరోధానికి అభ్యర్థి / తల్లితండ్రులు ఇవ్వవలసిన ధృవీకరణ పత్రం

### అభ్యర్థి ఇవ్వవలసిన పత్రము

నేను, శ్రీ/కుమారి.........................................................శ్రీ/శ్రీమతి........................................ .......................................... వారి పుత్రుడు/పుత్రికను, డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయములో ఉద్యాన పాలిటెక్నిక్ కోర్సులో .......................... విద్యా సంవత్సరములో చేరిన తరువాత నేను ర్యాగింగ్ లేక ఎలాంటి అసాంఘిక కార్యక్రమములకు పాల్పడనని ధృవీకరిస్తున్నాను. నేను ఒకవేళ ర్యాగింగ్‌లో కాని లేక అసాంఘిక కార్యక్రమములకు పాల్పడిన యెడల నాపై విశ్వవిద్యాలయము వారు చట్టరీత్యా చర్య గైకొనగలరు.

అభ్యర్థి సంతకము :
అభ్యర్థి పేరు :
తండ్రి / సంరక్షకుడు పేరు :
తేది :

### అభ్యర్థి తండ్రి / సంరక్షకుడు ఇవ్వవలసిన పత్రము

నేను, శ్రీ/శ్రీమతి...............................................నా కుమారుడు /కుమార్తె ................................................... డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయములో ఉద్యాన పాలిటెక్నిక్ కోర్సులో ........................ విద్యా సంవత్సరములో చేరిన తరువాత ర్యాగింగ్‌లో కాని లేక అసాంఘిక కార్యక్రమములలో పాల్గనడని ధృవీకరిస్తున్నాను. ఒకవేళ మా కుమారుడు / కుమార్తె అలాంటి అసాంఘిక కార్యక్రమములలో పాల్గనిన యెడల వారిపై విశ్వవిద్యాలయము వారు చట్టరీత్యా చర్య గైకొనగలరు.

సంతకము :
పేరు :
తేది :